
# నేను దొంగను కాను

కె. హరే రామం



నాగరాజు రెండవసారి ప్రపంచంలో అడుగుపెట్టాడు ఇరవైనాలుగేళ్ళ క్రితం మొదటిసారిగా అడుగుపెట్టాడు. అప్పుడు భూభారంయేమాత్రం పెరగలేదు క్షణంలోనే అతనితండ్రి చనిపోవటం వల్ల నాగరాజు రెండేళ్ళక్రితమే ప్రపంచా

కోవాలి" అనుకున్న నాగరాజు నవ్వుకున్నాడు ఒకరోజు తనకు తలపోటు వచ్చింది. జైలువార్డెను దగ్గరకువెళ్ళి తలంటు పోసుకోవాలన్నాడు.

"ఒరేః నాగులూః తలంటు పోయటానికి యిది నీ అత్తవారిల్లుగాదు." ఇదీ వార్డెను సమాధానం తను బాధపడలేదు. బాధ పడకపోవటం తాను అలవాటు చేసుకున్నాడు.

"అదేంటి మాంగారూ అలాంటారు. ఈజైలు మాకు అత్తవారిల్లే. వేళకు పిలిచి తిండి పడేస్తారు. మొలకు మూడు గజాల గుడ్డయిస్తారు. మా యింటిదగ్గర మాత్రం మాకిలా జరుగుతుందాః ఏదవది రొండు జేబులుకొట్టిన ఒక్కపూట గడవదు. ఇది నయంగదూః" దొంగకిట్టిగాడు వార్డెన్‌తో అంటూంటె తనకు నవ్వువచ్చింది. వాడి మాటల్లోని నిజానికి వాడు పొందుతున్న ఆనందానికి.

ఎదురుగా నగలకొట్టునుచూసి నాగరాజు ఆగిపోయాడు. లోపల అడుగు పెట్టాడు. కళ్ళు చెదిరిపోయాయి. బంగారు నగలు, రవ్వలనగలు, బాబిగాడు కళ్ళల్లో మెదిలాడు, షాపు యజమాని అతన్ని యెగాదిగా చూశాడు. పోమ దగ్గరకువెళ్ళి పోలీసులను పిలవలేదు. నాగరాజుకు పోలీసులంటె యిప్పుడు భయంలేదు. అతనిప్పుడు యే పనయిన పరాగ్గా చేయగలడు. దర్జాగా అట్టపెట్టెలోంచి పులిగోరు పతకం తీసుకుని జేబులో వేసుకున్నాడు. షాపు యజమాని యేం మాటాడలేక పోయాడు. నాగరాజుకు యెవరివల్ల భయంలేదు, అందుకు కారణం అతని జేబులో, రెండేళ్ళ కష్టార్జితం, జైలులో కొబ్బరితాళ్ళు పేని సంపాదించిన రెండు వందల రూపాయలున్నాయి. ధర చెల్లించి స్టేషనుకు చేరుకున్నాడు. చీకటి పడటానికి బండిరావటానికి యింకా మూడుగంటల వ్యవధివుంది. సెకండ్ క్లాస్ వెయిటింగ్ రూమ్‌లో కాళ్ళు యెదుట బల్లమీదవుంచి మెడ కుర్చీ వెనక్కువాల్చి పడుకున్నాడు. అక్కడ పడుకోవటానికి హక్కునుకూడ కొనుక్కున్నాడు. ఈ రెండేళ్ళ జీవితం పూర్తిగా మర్చిపో అన్నట్టుగానిద్రాదేవి అతన్ని లొంగదీసుకుంది.

బండివచ్చింది.బయలేదరుతూ గూడెంలో నిన్ను దించిపోతానులేవయ్యా" అని నాగరాజును లేపింది. మెల్లగా కదులూంది బండి, అతను పరుగెత్తుకువచ్చి యెక్కటానికి అవకాశమిస్తూ ఇంజను అదుపులో వులిక్కిపడిలేచి పరుగెత్తుకు వచ్చిన నాగరాజు రెంకవతరగతి పెట్టె యెక్కి తాను కొనుక్కున్న హక్కును సద్వినియోగం చేసుకున్నాడు. గోదావరి వంతెనమీద బండి కప్పనుమింగిన పాములా నడుస్తూంది

పులిగోరు పతకం చేతిలోకి తీసుకుని నాగరాజు ఆలోచనలోపడ్డాడు. "పార్వతి వుత్తరం అందే వుంటుంది. గూడెం చేరుకుని తనకోసం ఎదురుచూస్తూ వుంటుంది. బాబిగాడు యెంతయెత్తు పెరిగాడోః అల్లరి చేస్తూవుంటాడు. వాడికి యీపతకం, యెంతో, బావుంటుంది."

కోవాలి" అనుకున్న నాగరాజు నవ్వు కున్నాడు ఒకరోజు తనకు తలపోటు వచ్చింది. జైలువార్డెను దగ్గరకువెళ్ళి తలంటు పోసుకోవాలన్నాడు.

"ఒరే! నాగులూ! తలంటు పోయ టానికి యిది నీ అత్తవారిల్లు కాదు." ఇదీ వార్డెను సమాధానం తను బాధ పడలేదు. బాధ పడకపోవటం తాను అలవాటు చేసుకున్నాడు.

"అదేంటి మాంగారూ అలాంటారు. ఈజైలు మాకు అత్తవారిల్లే. వేళకు పిలిచి తిండి పడేస్తారు. మొలకు మూడు గజాల గుడ్డయిస్తారు. మా యింటిదగ్గర మాత్రం మాకిలా జరుగుతుందా? ఏద వది రాండు జేబులుకొట్టిన ఒక్కపూట గడవదు. ఇది నయంగదూ!" దొంగ కిట్టిగాడు వార్డెన్‌తో అంటూంటె తనకు నవ్వువచ్చింది. వాడి మాటల్లోని నిజా నికి వాడు పొందుతున్న ఆనందానికి.

ఎదురుగా నగలకొట్టునుచూసి నాగ రాజు ఆగిపోయాడు. లోపల అడుగు పెట్టాడు. కళ్ళు చెదిరిపోయాయి. బంగారు నగలు, రవ్వలనగలు, బాబి గాడు కళ్ళల్లో మెదిలాడు, షాపు యజ మాని అతన్ని యెగాదిగా చూశాడు. ఫోను దగ్గరకువెళ్ళి పోలీసులను పిలవ లేదు. నాగరాజుకు పోలీసులంటె యిప్పుడు భయంలేదు. అతనిప్పుడు యే పనయిన ఘరానాగా చేయగలడు. దర్జాగా అట్టపెట్టెలోంచి పులిగోరు పతకం తీసుకుని జేబులో వేసుకున్నాడు. షాపు యజమాని యేం మాటాడలేక పోయాడు. నాగరాజుకు యెవరివల్ల భయంలేదు. అందుకు కారణం అతని జేబులో, రెండేళ్ళ కష్టార్జితం, జైలులో కొబ్బరితాళ్ళు పేని సంపాదించిన రెండు వందల రూపాయలున్నాయి. ధర చెల్లించి స్టేషనుకు చేరుకున్నాడు. చీకటి పడటానికి బండిరావటానికి యింకా మూడుగంటల వ్యవధివుంది. సెకండ్ క్లాస్ వెయిటింగ్ రూమ్‌లో కాళ్ళు యెదుట బల్లమీదవుంచి మెడ కుర్చీ వెనక్కువాల్చి పడుకున్నాడు. అక్కడ పడుకోవటానికి హక్కునుకూడ కొను క్కున్నాడు. ఈ రెండేళ్ళ జీవితం పూర్తిగా మర్చిపో అన్నట్టుగానిద్రాదేవి అతన్ని లొంగదీసుకుంది.

బండివచ్చింది.బయల్దేరుతూ గూడెంలో నిన్ను దించిపోతానులేవయ్యా" అని నాగరాజును లేపింది. మెల్లగా కదు లూంది బండి, అతను పరుగెత్తుకువచ్చి యెక్కటానికి అవకాశమిస్తూ ఇంజను అరుపులో వులిక్కిపడిలేచి పరుగెత్తుకు వచ్చిన నాగరాజు తెంతవతరగతి పెట్టె యెక్కి తాను కొనుక్కున్న హక్కును సద్వినియోగం చేసుకున్నాడు. గోదావరి వంతెనమీద బండి కప్పనుమింగిన పాములా నడుస్తూంది

పులిగోరు పతకం చేతిలోకి తీసుకుని నాగరాజు ఆలోచనలోపడ్డాడు. "పార్వతి పుత్తరం అందే వుంటుంది. గూడెం చేరుకుని తనకోసం ఎదురుచూస్తూ వుంటుంది. బాబిగాడు యెంతయెత్తు పెరిగాడో! అల్లరి చేస్తూవుంటాడు. వాడికి యీపతకం, యెంతో ఇష్టమవుం టుంది."

ఏదో స్టేషను వస్తున్నట్టుంది. బండి మెల్లగా నడుస్తూంది. నాగరాజు ఉలిక్కిపడి పెట్టంత కలయచూశాడు. దగ్గవంతుని దయలాపైన చిన్నబల్బు వెలుగుతూవుంది. అతను రెండు విషయాలు తెలుసుకున్నాడు. ఒకటి తాను మరొక స్త్రీ తప్ప ఆ పెట్టెలో యెవరూలేరు. రెండోది ఆమె చిన్నగా వెక్కివెక్కి ఏడుస్తూంది.

"ఎందుకమ్మా యేడుస్తావు?" అతను ఆప్యాయతగా మానవ సహజమయిన ఔదార్యంగా అన్నాడు. ఆమె తలెత్తి అతన్నిచూసింది. గుడ్డి వెలుతురులో అతని మొహం సరిగ్గా కన్పించటం లేదు. గుబురుగా యెత్తుగా పెరిగిన జుట్టు మొహంనిండా పెరిగినగెడ్డం .... ఆమె భయంగా దొంగదొంగ" అని అరిచింది. నాగరాజుకు ఆ మాటంటే చాలా భయం. బండి ఆగింది. "నేను దొంగను కానమ్మా" అన్నాడు.






"దొంగతనంచేసి దొంగను కాదంటావేరా రాస్కెల్! నడు స్టేషనుకు"

తలమీద లాఠీకర్ర పడటంతో వెనక్కు తిరిగిన నాగరాజు యెదురుగా రైల్వే పోలీసు ఇన్స్పెక్టరును చూసి నిర్ఘాంతపోయాడు. ఇన్స్పెక్టరు తన చేతిలోని పతకాన్ని లాక్కున్నప్పుడు అతనేం మాట్లాడలేకపోయాడు.

"అమ్మా! మీరు చాలా అదృష్టవంతులు. సమయానికి కేక వేశారు. మీనగ మీకే దొరికింది తీసుకోండి." అంటున్న యినస్పెక్టరును చూసి నాగరాజు తన దురదృష్టానికి కృంగిపోయాడు. ఇతను పాత దొంగఅని గుర్తుపటిన యినస్పెక్టరు నాగరాజు చెప్పిన మాటలు వినలేకపోయాడు. నాగరాజు తిరిగి నాగులుగా మారిపోయాడు!

బండి తిరిగి బయలేరింది. ఆమె ఆశ్చర్యంగా తన చేతిలోని పతకాన్ని చూడసాగింది.భవిష్యత్తుకోసం పరుగెత్తి ఆశావాదిలా బండి ముందుకు పరుగెత్తుతూ వుంది.

"పార్వతీ.... పార్వతీ!"

ఆ పిలుపుకోసం ఆమె క్రితం రోజు నుండి యెదురుచూస్తూవుంది ఆమె. వెళ్ళి తలుపుతీసింది. నిర్ఘాంతపోయింది. తన తలపులలో ఉన్న వ్యక్తి తలుపు ఆవలనున్న వ్యక్తి కాదు.

"అన్నయ్యా! యేం జరిగింది?"

"ఒకసారి జరిగింది మరొకసారి జరగరానిదే యిప్పుడు జరిగిందిపార్వతీ! నాగరాజును మళ్ళీ అరెస్టు చేశారు. బాబు

పుట్టినరోజుకు నాగరాజు యీ సారయిన వుంటాడని మనం ఆశించాము."

అతనిమాటలు వినటానికి ఆమెలో చలనంలేదు. క్రమంగా ఆమెకు మెలుకువ రాసాగింది.

"అన్నయ్యా! వారు దొంగతనం చేయరు. నీకు తెల్సు" ఆమె దుఃఖంతో అంది.

"అని మనం అనుకున్నంత మాత్రాన పోలీసులు నమ్మరమ్మా!"

"అన్నయ్యా! వార్ని నీవు కల్సుకున్నావా? యెందుకు అరెస్టు చేశారో తెలిసిందా?"

అతను నిటూర్చాడు. "కలుసుకున్నాను పార్వతీ! జరిగిందంతా చెప్పాడతను అతను జైలుకు వెళ్ళటానికి కారణం యెవరో తెలుసాపార్వతీ! ఒక స్త్రీ ఆప్యాయంగా పలకరిస్తే నిర్దాక్షిణ్యంగా దొంగ అని నిందించి అతన్ని జైలుకు పంపించింది. బాబు కోసం ఒక పులిగోరు పతకంకూడా కొన్నాడట, కానీ పోలీసులు ఆమెదే నని, దానినే దొంగతనం చేశాడని ఆమెకు అప్పగించారట. బాబుకు గొలుసు యివ్వలేకపోయాను అని అతను అటుంటె నా మనస్సు తరుక్కుపోతూంది పార్వతీ! చేయనినేరాన్ని చేసినట్లు నిరూపించింది ఆ స్త్రీ. ఆమె స్త్రీ కాదు పార్వతీ! దయా దాక్షిణ్యంలేని రాక్షసి. ఆమెను దేవుడుకూడ క్షమించ లేడు. ఆమెకు నిష్కృతిలేదు పార్వతీ!"

"అవునన్నయ్యా! దేవుడు క్షమించ లేడు, ఆమెకు నిష్కృతిలేదు." అంటూ ఆమె తలను తలుపుకేసి కొట్టుకో సాగింది.

అతను వాదించాడు ఆమెను. "పార్వతీ! యేమిటీ ఆవేశం?"

"అన్నయ్యా! నన్ను భగవంతుడు క్షమించడు. భర్తను జైలుకు పంపించిన రాక్షసిని." అతను నిర్ఘాంతపోయాడు ఆమె మాటలకు అప్పుడే యేడుస్తూ వచ్చిన బాబిగాడి మెడలోని పతకాన్ని చూసి చలన రహితుడయ్యాడు కూడ. ★

## వైకుంఠంలో స్ట్రైయిక్

నారదుడు:— లక్ష్మీకాంతం గారూ, ఫైళ్ళన్నీ తమరే స్వయంగ సర్దుకుంటున్నారు! ఎలాంటి స్థితిపట్టింది, నారాయణ, నారాయణ

విష్ణు:— త్రిలోక సంచారివి నీకు చెప్పవలెనా. మా లక్ష్మిత పక్షపాత వైఖరి వల్లనే గదా యీ సమ్మెలు గొడవూ నూ; ఇప్పుడు వైకుంఠాన్నే ముట్టి తెచ్చారు సిబ్బందులు, సంఘాలు స్ట్రైయికులు.